తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

తాగునీటి పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 30 : తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బాలానగర్ డివిజన్‌లో జరుగుతున్న తాగునీటి పైప్‌లైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలు, బస్తీలలో తాగునీటి సమస్యలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ అనీల్‌కుమార్, స్థానిక నేతలు సుధాకర్ రెడ్డి, యాదగిరిరెడ్డి, చంద్రపాల్, ప్రేమ్‌కుమార్, సుధాకర్ తదితరులున్నారు.

బెల్ట్‌షాప్‌లపై చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ఫిర్యాదు

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కార్పొరేటర్ జగన్

జగద్గిరిగుట్ట, జనవరి30: జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ జగన్ కోరారు. ఈ మేరకు మంగళవారం జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పగలు, రాత్రి తేడా లేకుండా అమ్మకాలు చేస్తుండడంతో పేదలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రశ్నించిన వారిపై బెదిరింపులతోపాటు దాడికి పాల్పడుతున్నారని తెలిపారు. నర్సింహ, బాలు, సంతోష్, యాదగిరి, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలి

- మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి
- వాడి వేడిగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం

దుండిగల్,జనవరి30: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం 21వ సర్వసభ్యసమావేశం మంగళవారం వాడి వేడిగా జరిగింది. మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా ఇంజినీరింగ్ అధికారులు ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్‌లల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులు, చేపట్టనున్న నిర్మాణాభివృద్ధి పనులు, నిధుల సమీకరణ, కేటాయింపు వాటిపై చర్చించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న పనులు, వాటిని పూర్తిచేయడం, ఆయా డివిజన్‌లల్లో నెలకొన్న సమస్యలు, సదుపాయాల కల్పన, దోమల నివారణ కోసం చేపట్టాల్సిన ఫాగింగ్, వీధికుక్కల బెడద నివారణ, ట్రాఫిక్ ఇబ్బందుల నివారణపై సుదీర్ఘంగా చర్చించారు. అంతకుముందు పాలకవర్గం నాలుగుఏండ్ల కాలాన్ని పూర్తి చేసుకుని ఐదో వసంతంలోకి అడుగుపెట్టడంతో పాటు రెండవసారి కార్పొరేషన్‌కు 'స్వచ్ఛసర్వేక్షన్' అవార్డు దక్కడంపట్ల కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్‌తో పాటు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కమిషనర్ రామకృష్ణారావు, డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్ తదితరులు

అందుబాటులో ఉండి సేవ చేస్తా..

మఖ్ఖాంనగర్‌లో బోడ్రాయికి పూజచేస్తున్న ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

జగద్గిరిగుట్ట,జనవరి30: అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధిచేస్తానని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట మఖ్ఖాంనగర్‌లో మంగళవారం కృతజ్ఞతా యాత్ర జరిపారు. కూడలిలో బోడ్రాయికి పూజలు చేయగా కార్పొరేటర్ జగన్, నేతలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం ధన్వంతరి అనుభవ వైద్యుల సంఘం క్యాలెండర్‌ను వివేకానంద్ ఆవిష్కరించారు. కృష్ణగౌడ్, జైహింద్, వేణుయాదవ్, అశోక్, వంగరివిష్ణు, రాము, రవి పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి కార్పొరేటర్ సహకారం

కేఎం గౌరీశ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న మధుసూదన్‌రెడ్డినగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు

కుత్బుల్లాపూర్,జనవరి30: 131 కుత్బుల్లాపూర్ డివిజన్ మధుసూదన్‌రెడ్డి నగర్‌లో నూతనంగా ఆలయ నిర్మాణం కోసం ముందస్తుగా కార్పొరేటర్ కూన పారిజాతగౌరీశ్‌లు బోర్ వేయించి మోటర్ బిగించారు. ఈ సందర్భంగా మంగళవారం కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పార్టీ సీనియర్ నేత కేఎం గౌరీశ్‌ను మర్యాదపూర్వకంగా ఆలయాభివృద్ధికి సహకారం అందించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

దుండిగల్, జనవరి30 : ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంక్షేమసంఘాల ప్రతినిధులు, యువజన సంఘాలు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్సీ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

☞ షాపూర్‌నగర్‌లోని పట్టణ ఆరోగ్యకేంద్రం(యూపీహెచ్‌సీ)లో బుధవారం జరుగనున్న స్టాఫ్‌నర్స్‌ల నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో పాల్గొనాలంటూ యూపీహెచ్‌సీ వైద్యురాలు డా.నవనీత మంగళవారం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసి ఆహ్వానపత్రం అందజేశారు.

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసి ఆహ్వానపత్రం అందజేస్తున్న డా.నవనీత

ఎమ్మెల్యేను కలిసిన గౌడ సంఘం ప్రతినిధులు



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న కుత్బుల్లాపూర్ గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు

కుత్బుల్లాపూర్,జనవరి30: కుత్బుల్లాపూర్ గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. గౌడ సంక్షేమ సంఘం భవన నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం కల్లు సొసైటీ నుంచి ఏర్పాటు చేసుకున్న పలు సేవా కార్యక్రమాల కమిటీ తీర్మానంను ఎమ్మెల్యేకు వివరించారు. సొసైటీ అభ్యున్నతికి తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కూన రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులు కూన శ్రీనివాస్, బాచుపల్లి సందీప్, కూన శ్రవణ్, ఉపాధ్యక్షులు బాచుపల్లి వ్యాస్, నల్లా ప్రసాద్, మద్దెల గణేశ్‌తో పాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీకి అభినందన

హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని సెవెన్ హిల్స్ వేంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ మంగళవారం నియామకపత్రం అందించి అభినందనలు తెలిపారు. కమిటీ ప్రతినిధులుగా లక్ష్మీనారాయణ, వంశీకృష్ణ సత్యనారాయణరాజు, సుశీల, రవీంద్రనాథ్‌రెడ్డి, బ్రహ్మానందం, శ్రీనివాస్‌లు నియాకమైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూన సత్యం గౌడ్, ప్రసాద్, వెంకటేశ్, నాగయ్య, వాసు, రామకోటేశ్వర్ రావు, శ్రీనివాస్, వెంకట్, ఎస్‌వీరావు తదితరులు పాల్గొన్నారు.

– మియాపూర్, జనవరి 30

షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన ప్రైవేట్ బస్సు

కుత్బుల్లాపూర్,జనవరి30: పార్కింగ్ చేసి ఉన్న ప్రైవేట్ బస్సులో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగి దగ్ధమైన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షాపూర్‌నగర్‌లోని ఆర్‌కే ట్రావెల్స్‌కు చెందిన మినీబస్సు స్థానికంగా ఉన్న వాటర్‌ట్యాంక్ సమీపంలో పార్కింగ్ ప్లేస్‌లో ఆగి ఉంది. బస్సులో షార్ట్‌సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సంబంధిత డ్రైవర్ గమనించే లోపే ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడికి ఆర్థిక సాయం

మియాపూర్, జనవరి 30 : ఆల్విన్ కాలనీ డివిజన్ విజయనగర్‌కు చెందిన నిరుపేద వృద్ధుడు చల్లా హన్మంతుకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. వృద్ధుడి ఆర్థిక పరిస్థితి తెలుసుకుని ఈ మొత్తాన్ని డీవీజీ ట్రస్టు ద్వారా అందించినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వరూప, పద్మావతి పాల్గొన్నారు.

విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

సైబర్ నేరస్తులకు చిక్కకండి..

మియాపూర్, జనవరి 30 : వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి మహిళా జూనియర్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం మియాపూర్ పరిధిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబర్ క్రైం విభాగం డీసీపీ శిల్పవల్లి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శిల్పవల్లి మాట్లాడుతూ.. సాంకేతికను పరిమితంగా వాడటం మంచిదని, అతి వినియోగంతో సైబర్ క్రైంల వలలో పడే ప్రమాదం ఉందన్నారు.

వేడుకల ప్రారంభోత్సవంలో డీసీపీ శిల్పవల్లి

ఆకట్టుకున్న సంస్కృతిక ప్రదర్శన

మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో – గాంధ బుణాకర్ మేళలో భాగంగా మంగళవారం సాయంత్రం పలువురు కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రదర్శల్లో శ్రీ గురు నృత్యాలయా డాన్స్ అకాడమీ నిర్వహకులు అడవి లక్ష్మీ సౌజన్య తన శిష్య బృందం కూచిపూడి నృత్యాలు ప్రత్యేకంగా అలరించాయి.

– కొండాపూర్, జనవరి 30

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నాం

తనను కలిసిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలతో సమావేశమైన కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ

దుండిగల్,జనవరి30: ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రజలు మంగళవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్‌కు వినతిపత్రం ఇస్తున్న మున్నూరుకాపు సంఘం నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 30 : మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్‌కు వినతపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బండి రమేశ్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని.. మున్నూరుకాపు కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని హామీనిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు వెంకటేశ్వర్‌రావు, సతీశ్‌రెడ్డి, మున్నూరుకాపు సంఘం నేతలు బాశెట్టి నర్సింగరావు, వేణు తదితరులున్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న ట్రాఫిక్ పోలీసులు

దుండిగల్,జనవరి30: మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం బాచుపల్లిలోని వీఎన్ఆర్, విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(వీఎన్ఆర్, వీజేఐఈటీ) కళాశాల విద్యార్థులతో కలిసి బైక్‌ర్యాలీ నిర్వహించారు. వీఎన్ఆర్, వీజేఐఈటీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ బాచుపల్లి చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వాహనదారులు డ్రైవింగ్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రధానంగా వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడవద్దని, మద్యం తాగి వాహనాలు నడుపరాదని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో మియాపూర్ ట్రాఫిక్ సీఐ కిరన్‌కుమార్, ఎస్ఐలు మల్లేశ్వర్, సుభాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళి



గాంధీకి నివాళులర్పిస్తున్న నేతలు

జగద్గిరిగుట్ట, జనవరి30: స్వాతంత్ర్యం కోసం గాంధీ చూపిన అహింస ప్రపంచానికే మార్గదర్శకమని పలువురు నేతలు కొనియాడారు. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లో మంగళవారం గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సంక్షేమసంఘం అధ్యక్షుడు జల్దా రాఘవులు, ఎల్లయ్య, అబ్దుల్‌ఖాదర్, లక్ష్మీనాథ్, శ్రీనివాస్, రహీం, తిమ్మయ్య, పర్వతాలు, రాంచందర్ అప్పారావు పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో..

దుండిగల్, జనవరి30: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కమిషనర్ రామకృష్ణారావు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

మహాత్ముడి సేవలు మరువలేనివి

కేపీహెచ్‌బీ కాలనీలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జనసేన నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 30 : మహాత్మా గాంధీ సేవలు మరువలేనివని జనసేన సీనియర్ నాయకుడు జి.వి.వెంకటేశ్వర్‌రావు అన్నాడు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్‌లో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన నేతలు కొల్లా శంకర్, మహేశ్, ప్రసాద్, శంకర్, హరీశ్, నవీన్, శ్రీనివాస్, వెంకటస్వామి, రాము, ముంతాజ్, మహాలక్ష్మి, సత్య, లక్ష్మి, దాక్షాయిని తదితరులున్నారు.

స్వాతి స్కూల్‌లో ఘనంగా అమర వీరుల దినోత్సవం

అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదాపూర్‌లోని స్వాతి హై స్కూల్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామి యాదవ్

మదాపూర్, జనవరి 30: అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదాపూర్‌లోని స్వాతి హై స్కూల్ ఆవరణలో మంగళవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కన్వీనర్ రామాస్వామి యాదవ్ హాజరై పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంలి ఘటించి నివాళులర్పించారు.

కాలేజీ బస్సు సీజ్..

మూసాపేట, జనవరి30: ట్రాఫిక్ నిబంధలను పాటించకుంటే సహించేది లేదని కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ నగేశ్ అన్నారు. రోజువారి తనిఖీల్లో భాగంగా మంగళవారం ఉదయం ప్రైవేటు బస్సులను తనిఖీలు చేస్తుండగా ఎటువంటి అనుమతుల పత్రాలు, డ్రైవర్ లైసెన్స్ కూడా లేకుండా విద్యార్థులను తీసుకుని వెళుతున్న నారాయణ విద్యా సంస్థలకు చెందిన బస్సు సీజ్ చేశామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భగా సీఐ నగేశ్ మాట్లాడుతూ.. నిబంధనలను అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 30 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో మంగళవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) క్రింది విధంగా ఉన్నాయి. టమాట 21, వంకాయ 13, బెండకాయ 40, పచ్చిమిర్చి 45, బజ్జిమిర్చి 35, కాకరకాయ 38, బీరకాయ 45, క్యాబేజి 25, ఫ్రెంచ్ బీన్స్ 35, క్యారెట్ 19, కాలీఫ్లవర్ 18, దొండ 31, చిక్కుడు 23, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 19, క్యాప్సికం 60, ఆలుగడ్డ 21, కీరా 21, దోసకాయ 21, సొరకాయ 11, పొట్లకాయ (1) 13, కందగడ్డ 55, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 20, చింతకాయ 45, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 55, ముళ్లంగి (1) 4 నుంచి 6, మొరంగడ్డ 23, గుమ్మడికాయ 18, నిమ్మకాయలు(12) 32 నుంచి 36, మునగకాయ(1) 10 నుంచి 12, పచ్చి బఠాని 45, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 280, అల్లం 140, వెల్లుల్లి 320, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

ఉచిత కంటి వైద్యశిబిరం.. అభినందనీయం

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరంలో అధ్యాపకులు, లయన్స్‌క్లబ్ ప్రతినిధి, డాక్టర్లు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 30 : ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం, లయన్స్ క్లబ్ ఆఫ్ సనత్‌నగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మారిన జీవనశైలి.. పెరిగిన సెల్‌ఫోన్ వినియోగంతో కంటి సమస్యలు అధికమవుతున్నాయని నిర్ణీత వ్యవధిలో కంటి పరీక్షలు చేయించుకోవాలని లేకుంటే శాశ్వతంగా కంటిచూపు కోల్పోయే ప్రమాదముందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి జి.వి.రమణా రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఐ.వాణి, జి.రవికుమార్, కె.సాలయ్య, వైస్ ప్రిన్సిపాల్ బి.భవానీ, అధ్యాపకులు రమేశ్‌బాబు, మాలిక్, ఎం.కరుణ, వినోద్‌కుమార్, శోభ, అమరావతి, ఆర్.కరుణ, శ్రీనివాస్‌రావు లు ఉన్నారు.

నేడు రెమెడీ వైద్యశాలలో ఉచిత వైద్యశిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 30 : కేపీహెచ్‌బీ కాలనీ 4వ రోడ్డులోని రెమెడీ వైద్యశాలలో ఉచిత పల్మోనాలజీ (ఊపిరితిత్తుల) వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యశాల నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. నేడు వైద్యశాల ఆవరణలో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 వరకు పల్మోనాలజీ డాక్టర్లు నారాయణ్ గౌర్, పి.సాయిదృతి ల పర్యవేక్షణలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందించనున్నట్లు తెలిపారు. చికిత్సలో ప్రత్యేక రాయితీ ఉంటుందని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మాదాపూర్, జనవరి 30: ఫీడర్ మరమ్మతుల కారణంగా మాతృశ్రీ నగర్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం కలగనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ ఇంద్రసేనారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీలా 11 కేవీ ఫీడర్ పరిధిలోని ఎస్ఎంఆర్ అపార్ట్‌మెంట్స్, శ్రీలా విల్లాస్, వాటర్ వర్క్స్, కల్పరి టెంపుల్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు, 11 కేవీ విశ్వంబర ఫీడర్ పరిధిలో 10 నుంచి 10:30 గంటల వరకు, 11 కేవీ కల్యాన్ గార్డెన్ పరిధిలోని మియాపూర్ ప్రధాన రహదారిలో, రాజారాం కాలనీ, సాయి రంగ థియేటర్, మాధవనగర్, అంబేద్కర్ నగర్, నందినినగర్, కల్యాన్ గార్డెన్, ఉదయం 10 నుంచి 10:30 గంటల వరకు, దుర్గా మాతా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 2 నుంచి 2:30 గంటల వరకు విద్యుత్ ఉండదు. మాదాపూర్‌లోని అయ్యప్ప 11కేవీ ఫీడర్, హ్యుండాయ్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్‌ను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీనివాస్ నాయక్ ప్రకటనలో తెలిపారు.

PUBLIC NOTICE

General Public are hereby informed that my Client **VEMULA NAGA KUMARI, W/o. LATE SAMBASIVARAO,** R/o. V N K Sai Residency, Flat No. 204, 2nd Floor, Gokul, Plots, V R Colony, Hafeezpet, Serilingampally (M), R R Dist, T.S.- 85, has lost Original Sale Deed Doct No. 4372/2003, Dated: 24-06-2003, Regd. at SRO Kukatpally, has been misplaced /lost by me while traveling from Gokul Plots to Miyapur. Later my client filed a complaint to the Police Miyapur, to trace out missing document on 08-01-2024. Assiduous efforts of my Client proved futile.

Therefore, any person having objections over the scheduled property rights or title of the above said document May please be intimated within 7 days from the date of this notice.

Sd/- **C. SUBBARAO**
ADVOCATE
LIG-76, KPHB, Kukatpally.
Cell: 9391170066